


**In collaboration with**
**AIML Analytics,**
**Raghavendranagar Colony,**
**Kukattapally,**
**Hyderabad-500072**





# డిగ్రీ విద్యార్థులకు రెండు రోజులు వర్క్ షాప్





**కాకినాడ, జ్యోతిన్యూస్**

సామర్లకోట రోడ్డులో గల ఐడీఎల్ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ లో కంప్యూటర్ విభాగం నిర్వహించిన రెండ్రోజుల జాతీయ వర్క్ షాప్ రెండొవ రోజు మంగళవారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే. ఝాన్సీ లక్ష్మి అధ్యక్షతన దిగ్విజయంగా ముగిసింది. ఈ వర్క్ షాప్ కి దాదాపు 1500 మంది విద్యార్థులు హాజరయినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐడీఎల్ డిగ్రీ కళాశాల సెక్రెట్రీ కరెస్పాండెట్ డా.పి చిరంజీవిని కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంధ్ర రాష్ట్రంలో మొట్టమొదట కంప్యూటర్ విభాగం ఐడీఎల్ డిగ్రీ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని. గత 34 సంవత్సరాల నుంచి డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ విభాగం దిగ్విజయంగా కొనసాగుతుందని. డేటా సైన్స్ అనేటువంటిది విద్యార్థులకు చాల అవసరమైన అంశమని ఆమె అన్నారు. కంప్యూటర్ విభాగాధిపతి ఎం.ఏ సయ్యద్ మాట్లాడుతూ డేటా సైన్స్ అనేటువంటిది విద్యార్థులకు అన్నిరకాలుగాదోహదపడుతుందని. భవిష్యతులో కూడా డేటా సైన్స్ యొక్క అవసరం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ వర్క్ షాప్ కి దేశ విదేశాల నుంచి ప్రశంసలు వస్తున్నట్టు అయన తెలిపారు. ఈ వర్క్ షాప్ లో వక్తలుగా సి.ఇ.ఓ ఏ.ఐ.ఎం.ఎల్ అనలైటిక్స్ ఫణి క్రాంతి, సి.టి.ఓ ఏ.ఐ.ఎం.ఎల్ అనలైటిక్స్ సత్య కుమార్ పల్లి, డైరెక్టర్ అడ్వైసర్ ఏ.ఐ.ఎం.ఎల్ అనలైటిక్స్ డా.డి పద్మజ ఉపన్యాసమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐడీఎల్ డిగ్రీ కళాశాల కంప్యూటర్ విభాగ అధ్యాపకులు కే.మార్చరావు.వెంకటేశ్వరావు,భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా.ఎస్ ప్రసాద్ అద్యాపలుకులు ఎం.సిరి బోటనీ విభాగాధిపతి భవాని,స్టీఫెన్ రాజు పలు విభాగావిభాగాధిపతులు ఎక్సమినేషన్ సెల్ కే. వెంకటేశ్వరులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు